సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 359



SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



ప్రపంచ స్థాయి షాపింగ్
అనుభూతి సరికొత్తగా ఇప్పుడు
మన BHEL సర్కిల్ లో
అద్భుతమైన ప్రారంభోత్సవ ఆఫర్లు
THE ONE STOP SHOP
1+1 OFFERS
COMBO OFFERS
ఇంకా మరెన్నో
CMR
SHOPPING MALL
The joy of life
BHEL సర్కిల్
HP పెట్రోల్ బంక్ ప్రక్కన
FOLLOW US ON /cmrshoppingmallindia /cmrshoppingmall
శారీస్
1 ఫ్యాన్సీ శారీ ₹333
1 బ్రోకేడ్ శారీ ₹444
2 తమన్నా శారీస్ ₹555
3 యాపిల్ శారీస్ ₹555
1 సిల్క్ బ్రోకేడ్ శారీ ₹599
2 గాయత్రి శారీస్ ₹650
2 ఖాదీ శారీస్ ₹666
3 లెమన్ షిఫాన్ శారీస్ ₹666
2 అనుష్క శారీస్ ₹700
3 ముస్కాన్ శారీస్ ₹777
2 పుష్ప శారీస్ ₹799
2 సిల్వర్ లైన్ శారీస్ ₹800
2 అరుపుకోట్టై శారీస్ ₹899
2 కుంభకోణం శారీస్ ₹999
2 ధర్మవరం పట్టు ₹2950
2 ఉప్పాడ పట్టు ₹2999
2 అక్షయ పట్టు ₹4000
2 సాముద్రిక పట్టు ₹5500
కిడ్స్ వేర్
2 గర్ల్స్ టీ-షర్ట్స్ ₹249
2 బాయ్స్ క్యాజువల్ షర్ట్స్ ₹449
2 గర్ల్స్ నైట్ సూట్స్ ₹599
2 బాయ్స్ టీ-షర్ట్స్ ₹299
2 గర్ల్స్ కాటన్ ఫ్రాక్స్ ₹499
2 బాయ్స్ జీన్స్ ₹799
2 గర్ల్స్ షాపింగ్ ₹349
2 బాయ్స్ బాబా సూట్స్ ₹499
2 బాయ్స్ కాటన్ ట్రౌజర్స్ ₹799
2 గర్ల్స్ కాప్రి ₹349
2 గర్ల్స్ స్కర్ట్స్ ₹399
2 గర్ల్స్ హోజరి ఫ్రాక్స్ ₹549
2 గర్ల్స్ ఫ్రాక్ సెట్ ₹999
మెన్స్ వేర్
1 మెన్స్ టీ-షర్ట్ ₹149
3 మెన్స్ టీ-షర్ట్స్ ₹599
2 మెన్స్ క్యాజువల్ షర్ట్స్ ₹899
3 వైట్ ఫార్మల్ షర్ట్స్ ₹899
3 మెన్స్ ఫార్మల్ ట్రౌజర్స్ ₹999
5 మెన్స్ ఫార్మల్ షర్ట్స్ ₹999
3 మెన్స్ కాటన్ ట్రౌజర్స్ ₹1199
2 మెన్స్ జీన్స్ ₹1499
ఉమెన్స్ వేర్
3 లేడీస్ చున్నీ ₹99
2 లేడీస్ కుర్తా ₹199
2 లేడీస్ లెగ్గింగ్స్ ₹199
2 లేడీస్ నైటీస్ ₹399
2 లేడీస్ కులోట్స్ ₹499
2 లేడీస్ కుర్తాస్ ₹499
2 కాటన్ డ్రెస్ మెటీరియల్ ₹555
2 ఫ్లెయిట్ కట్ చుడీదార్ ₹666
3 ఫ్రాక్ కుర్తా ₹777
2 లేడీస్ వెస్టర్న్ డ్రెసెస్ ₹799
2 డ్రెస్ మెటీరియల్ ₹888
3 డ్రెస్ మెటీరియల్ కాంబో ప్యాక్ ₹999
2 లేడీస్ స్కర్ట్స్ ₹999
2 పాటియాలా చుడీదార్ ₹1599
2 ఫ్యాన్సీ గాగ్రా ₹1599
2 కళ్లీ చుడీదార్ ₹1999
2 నారాయణపేట గాగ్రా ₹1999
*CONDITIONS APPLY
పిల్లోస్ 1+1 ₹199
కాస్మెటిక్స్ FLAT 10% OFF
ఫుట్‌వేర్ FLAT 10% OFF
బి మిల్స్ బెడ్ షీట్స్
BUY 2 ₹299
6x6 ₹666
• చీరలు • చుడీదార్స్ • గాగ్రాస్ • ఉమెన్స్ వేర్ • మెన్స్‌వేర్ • కిడ్స్ రెడీమేడ్స్ • కాస్మెటిక్స్ • ఫుట్ వేర్ | ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ

మనూలో సోషల్ వర్క్ డే



సోషల్ వర్క్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఫ్యాకల్టీ, విద్యార్థులు

రాయదుర్గం: అట్టడుగువర్గాల స్థితిగతులను మెరుగుపర్చడంలో సామాజిక కార్యకర్తలు ముఖ్య భూమిక పోషిస్తున్నారని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎం.డి. షాహిద్ రజా పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఉర్దూ విశ్వవిద్యాలయంలోని సోషల్‌వర్క్ విభాగం ఆధ్వర్యంలో 'మనూ' సోషల్ వర్క్ క్లబ్ (ఎల్‌డబ్ల్యూసి) పర్యవేక్షణలో ప్రపంచ సామాజిక కార్య దినోత్సవాన్ని ' పరివర్తన మార్పు కోసం భాగస్వామ్య భవిష్యత్తు' అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూసీ కార్యదర్శి మహ్మద్ ఆరిఫ్ మాట్లాడుతూ సోషల్ వర్క్ డే ప్రాముఖ్యత, చారిత్రక సందర్భం గురించి వివరించారు. అనంతరం నజీర్ కలీమ్, అబ్దుల్ మజీద్, హంజామన్నన్ చదివిన కవితలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం క్విజ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో తస్మియా ముక్తియార్ అహ్మద్, డాక్టర్ అబుల్ సలీమ్‌ఖాన్, ఎండి ఇస్సార్ ఆలమ్, పలువురు విద్యార్థులు, ఫ్యాకల్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పెట్రోల్‌బంక్ వద్ద కారులో మంటలు

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి గుల్‌మొహర్‌పార్కు కాలనీ వద్ద ఉన్న పెట్రోల్ పంపు వద్ద ఓ కారులో మంటలు వ్యాపించాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో గచ్చిబౌలి నుంచి లింగంపల్లి వైపు వెళ్తున్న ఇండికా కారు గుల్‌మొహర్‌పార్కు కాలనీ సమీపంలోని ఎల్ ఫ్యూయల్స్‌లోకి వెళ్లే మార్గం వద్దకు రాగానే కారులో పొగలు వ్యాపించడంతో కారులోని వారు కిందకు దిగారు. పెట్రోల్ బంక్ సిబ్బంది అక్కడికి చేరుకొని ఫైర్ ఎస్టిమిషన్‌తో మంటలను ఆర్పారు. అటుగా వెళ్తున్న క్రేన్ సహాయంతో వెంటనే కారును ముందుకు తీసుకెళ్ళి వదిలారు.ఈ సంఘటనతో అక్కడున్న వారు భయాందోళనకు గురయ్యారు. పెట్రోల్ బంక్ సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొంటున్నారు.



గుల్‌మొహర్‌పార్కు వద్ద మంటలను ఆర్పుతున్న పెట్రోల్ పంపు సిబ్బంది

హలీమ్.. మస్త్ గిరాకీ



క్యూ కడుతున్న ప్రజలు

గోల్కొండ: రంజాన్ అంటేనే ప్రతి ఒక్కరికి గుర్తుకు వచ్చేది హలీమ్. హైదరాబాద్‌లో బిర్యానీ తరువాత అత్యంత ప్రాచుర్యం పొందిన హలీమ్ కేవలం రంజాన్ మాసంలోనే దొరుకుతుంది. రుచితో పాటు బలవర్ధకమైన ఈ హలీమ్‌ను ప్రత్యేక పద్ధతిలో తయారు చేయడం వల్లనే హైదరాబాదీలు ఎక్కువగా ఇష్టపడతారు. హలీమ్‌లో డ్రై ఫ్రూట్స్ వేయడమే కాకుండా స్వచ్ఛమైన నెయ్యితో అందిస్తున్నారు. చిన్నా పెద్ద అందరూ హలీమ్ కోసం క్యూకడుతున్నారు. టోలిచౌకీ , మెహిదీపట్నంలో సాయంత్రం కాగానే హలీమ్ కౌంటర్ల వద్ద వందల సంఖ్యలో బారులు తీరుతున్నారు. మటన్, చికెన్ హలీమ్‌ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.

డా.అరుణభిక్షుకు విశిష్ట మహిళా పురస్కారం



రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ అరుణభిక్షుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని ప్రభుత్వం విశిష్ట మహిళా పురస్కారం–2024ను అందించారు. ఈ అవార్డును రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అందించి సత్కరించారు. డాక్టర్ అరుణ హెచ్‌సీయూలోని సరోజిని నాయుడు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ డ్యాన్స్‌లో ఆమె ప్రొఫెసర్. డ్యాన్స్ విభాగంలో 19 ఏళ్ళుగా ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు అందించారు. డాక్టర్ అరుణను ప్రొఫెసర్లు, ఫ్యాకల్టీ ప్రతినిధులు అభినందించారు.

తెగిపడిన కరెంటు వైర్లు.. రాకపోకలకు అంతరాయం



శేరిలింగంపల్లి: లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో 33 కేవీ ఎలక్ట్రికల్ లైన్ సోమవారం రాత్రి 11 గంటలకు తెగిపోయింది. దీంతో రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఒక వైపు రాకపోకలకు ఇబ్బంది కలిగింది. వాహనదారులు గమనించి 33 కేవీ లైన్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేసి ఎలక్ట్రికల్ సిబ్బందికి సమాచారం అందించడంతో అధికారులు జంపర్ తెగిపోయినట్లు గుర్తించారు. వెంటనే సమస్యను పరిష్కరించినట్లు ఏఈ లైన్స్ శశిధర్ సాక్షికి తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరికలు

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి నల్లగండ్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ ఇంచార్జ్ వి.జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ నాయకులు సయ్యద్ బాబా ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ మహిళా నాయకులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ ఛైర్మన్ నల్లా సంజీవరెడ్డి, జాయింట్ సెక్రటరీ తిరుపతి, నాయకులు వీరేందర్‌గౌడ్, దినేష్ రాజ్, మన్నెపల్లి సాంబశివరావు, సురేందర్, యాదగిరి, ప్రభాకర్, గోపాల్, నర్సింహ, కిరణ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ శేరిలింగంపల్లి ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన మహిళలు, కార్యకర్తలు

గోడ కూలి కార్మికుడు మృతి

పటాన్‌చెరు టౌన్: పనిచేసే చోట గోడ కూలి ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన బీడీఎల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా, సిర్గాపూర్ మండల్ పోచారం గ్రామానికి చెందిన కుమ్మరి గోపాల్ ,భార్య గంగమణితో కలిసి బతుకుదెరువు కోసం పటాన్‌చెరు మండలం ముత్తంగిలో ఉంటూ పాశమైలారం పారిశ్రామికవాడలోని ఐటిడబ్ల్యూ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికులుగా పని చేస్తున్నారు. మంగళవారం గోపాల్ పరిశ్రమ ఆవరణలో పాత గోడను కూల్చివేస్తున్న క్రమంలో గోడ కూలి అతనిపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతుడి భార్య గంగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వృథాగా వాటర్ ఏటీఎంలు



చందానగర్ పీజేఆర్ స్టేడియం ముందు నిరుపయోగంగా వాటర్ ఏటీఎం సెంటర్



జీహెచ్‌ఎంసీ చందానగర్ సర్కిల్ కార్యాలయం పక్కనే..



వాటర్ ఏటీఎంలో తుప్పుపట్టి విరిగిపోయిన కుళాయి

హాఫీజ్‌పేట్: వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి జీహెచ్‌ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి, స్వచ్ఛంద సంస్థలు కలిసి వాటర్ ఏటీఎంలు ఏర్పాటు చేశారు. రూపాయి నాణెం వేస్తే తాగునీరు వస్తుంది. వేసవికాలంలో చందానగర్‌లో జన సంచారం ఎక్కువగా ఉన్నచోట ఒకటి, పీజేఆర్ స్టేడియం వద్ద మరొకటి ఏర్పాటు చేశారు. పీజేఆర్ స్టేడియంకు వచ్చే క్రీడాకారులు, వాకర్స్ కోసం ప్రధానంగా ఏర్పాటు చేశారు. కొన్ని నెలల పాటు వాటర్ ఏటీఎంలు బాగానే పనిచేశాయి. తరువాత వాటి నిర్వహణ పట్టించుకునే వారు లేకపోవడంతో మూలనపడ్డాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటర్ ఏటీఎంలను ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

- వేసవి కావడంతో చందానగర్ సర్కిల్ పరిధిలో ప్రజలకు దాహార్తి తీర్చేందుకు మరిన్ని వాటర్ ఏటీఎంలు అందుబాటులోకి తీసుకురావాలి
- వాటర్ ఏటీఎంల నిర్వహణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలి
- అర లీటర్, ఒక లీటర్, 5 లీటర్ల సామర్థ్యం గల కుళాయిలను ఏర్పాటు చేయాలి.
- ఈ సంవత్సరం ఎండలు ఎక్కువ అని వాతావరణశాఖ అధికారులు చెబుతున్న క్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలి
- పీజేఆర్ స్టేడియంకు వందల సంఖ్యలో వాకర్స్, క్రీడాకారులు, వ్యాయామం కోసం వస్తుంటారని పైగా వేసవి శిక్షణా శిబిరం కూడా ఏర్పాటు చేస్తుండడంతో అందు కోసం వాటర్ ఏటీఎంను అందుబాటులోకి తేవాలి.

అందుబాటులోకి తీసుకురావాలి



చందానగర్ పరిధిలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ఏటీఎంలను బాగు చేసి అందుబాటులోకి తీసుకురావాలి. లక్షలు వెచ్చించి వాటిని పట్టించుకోకపోవడం తగదు. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలి.

–విష్ణువర్ధన్‌చారి, చందానగర్

అధికారులు పట్టించుకోవాలి



ఇప్పటికే ఎండలు పెరిగాయి. వాటర్ బాటిల్ కొనాలంటే ఇరవై రూపాయలు అవుతుంది. ప్రజలు దాహార్తికి జీహెచ్‌ఎంసీ, వాటర్‌వర్క్ అధికారులు సంయుక్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి. రానున్న రోజుల్లో ఎండలు మండిపోతాయని వాతావరణశాఖ అధికారులు చెబుతున్న నేపథ్యంలో అధికారులు స్పందించాలి.

– బాలకృష్ణ, చందానగర్

దరఖాస్తుల ఆహ్వానం

మార్చి 23 ఆఖరు

రాయదుర్గం: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశం కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్/జేసీ కళాశాల గౌలిదొడ్డి ప్రిన్సిపల్ ఏ శారద సూచించారు. రంగారెడ్డిజిల్లా గౌలిదొడ్డిలోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో 9వ తరగతి రెగ్యులర్ ప్రవేశం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. 2024–25 విద్యాసంవత్సరంలో ప్రవేశం కోసం ఈనెల మార్చి 23వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 21వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి ఆదర్శనగర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ నాగ ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం నుంచి కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. బుధవారం నుంచి ఈ నెల 22వ తేదీ వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. శ్రీ మాధవానంద సరస్వతీస్వామి ఆశీస్సులతో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో కాలనీవాసులు, భక్తులు హాజరవ్వాలని కోరారు.

ఉద్యోగుల కోసం.. పర్యావరణ హితంగా..

సాక్షి, సిటీబ్యూరో: కార్పొరేట్ సంస్కృతిలో ఎలక్ట్రానిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు, కార్పొరేట్ ఉద్యోగుల కోసం ఉపయోగించే వాహనాలు పర్యావరణ హితంగా మార్చేందుకు మాదాపూర్‌లోని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ సింక్రనీ నడుం కట్టింది. ఇందులో భాగంగా లిథియమ్ అర్బన్ టెక్నాలజీస్‌తో ఒప్పందం కుదుర్చుకుని 25 ఈవీ వాహనాలను ఉద్యోగుల రాకపోకల కోసం సమకూర్చింది. ఈ వాహనాలను సంస్థ నిర్వాహకులు మంగళవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో ప్రారంభించారు.

న్యాప్‌కిన్ వెండింగ్ మిషిన్ అందజేత

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల ప్రభుత్వ మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాలకు గచ్చిబౌలి పేస్విఫ్ టెక్నాలజీస్ సంస్థ ఉద్యోగస్తులు రూ.36వేల విలువజేసే శానిటరీ న్యాప్‌కిన్ వెండింగ్ మిషన్‌ను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ మాట్లాడుతూ బటన్ నొక్కినప్పుడు యంత్రం ఉచితంగా న్యాప్‌కిన్‌లను అందిస్తుందని తెలిపారు.

భారీ వర్షం

జిన్నారం(పటాన్‌చెరు): మండల కేంద్రమైన జిన్నారంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం పడింది. ఈదురు గాలులు, వర్షాలతో పంటలకు నష్టం వాటిల్లింది. జంగంపేట, అన్నారం, దోమడుగు, బొంతపల్లి గ్రామాల్లోని ఇటుక బట్టీల నిర్వాహకులు అకాలవర్షంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తయారు చేసిన ఇటుకలకు ప్లాస్టిక్ కవర్లను కప్పారు.

యూజీడీ పనుల పరిశీలన

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండలంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డులో జరుగుతున్న యూజీడీ నిర్మాణ పనులను మంగళవార ం మున్సిపల్ చైర్ పర్సన్ రోజారాణి పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రాకపోకలు సులభంగా..

- హైదరాబాద్ నాలెడ్జి సిటీ ప్రాంతంలో 22 నుంచి ట్రాఫిక్ మళ్లింపు
- సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో చర్యలు

గచ్చిబౌలి: హైదరాబాద్ నాలెడ్జి సిటీ ఏరియా ఐకియా రోటరీ ప్రాంతంలో నలువైపులా వాహనాల రాకపోకలు సాఫీగా జరిగేలా సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో చర్యలు ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా ఈ ట్రాఫిక్ మళ్ళింపు చర్యలను ఈనెల 22వ తేదీ నుంచి అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు.

బయోడైవర్సిటీ జంక్షన్ నుంచి ఐకియా రోటరీ వైపు..

- సైబర్ టవర్‌ను చేరుకోవడానికి వాహనదారులు ఐకియా అండర్‌పాస్ రోడ్డును వినియోగించాలి
- కేబుల్ బ్రిడ్జి వైపు వెళ్లే వాహనదారులు ఐకియా వద్ద కుడి మలుపు తీసుకోవాలి, రోటరీలోని యాంటీ క్లాక్‌వైస్ దిశలో కొనసాగుతుంది. కేబుల్ వంతెన వైపు వారి ప్రయాణాన్ని కొనసాగించాలి
- ఈమార్గంలో ప్రయాణించే వారు ఐకియా రోటరీ వద్ద యూటర్న్ తీసుకొనే అవకాశం ఉంది

సైబర్ టవర్స్ నుంచి ఐకియా రోటరీ వైపు వచ్చే ట్రాఫిక్..

- సైబర్ టవర్స్‌నుంచి ఐకియా రోటరీ వైపు వచ్చే వాహనదారులు యూటర్న్ తీసుకొనే అవకాశం ఉంది. ఐకియా రోటరీ, ఎడమ రహదారి కేబుల్ వంతెన వైపు వెళ్ళే వాహనాల కోసం వేచి ఉండాలి
- బయోడైవర్సిటీ జంక్షన్‌కు వెళ్లే వారు సాఫీగా వెళ్ళవచ్చు. ఐకియా అండర్‌పాస్ ద్వారా వెళ్ళొచ్చు

మీనాక్షి జంక్షన్ నుంచి బయోడైవర్సిటీ జంక్షన్ వైపు..

- ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు నేరుగా ఐకియా రోటరీ వద్ద సాగాలి
- సీ గేట్ 1వ యూటర్న్ చేరుకున్న తర్వాత కొనసాగడానికి బయోడైవర్సిటీ జంక్షన్ వైపు మొదటి యూటర్న్‌ను ఉపయోగించాలి. వాహనదారులు తమ వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు ప్రయోగాత్మకంగా చేసిన రూట్లలో వాహనాలను నడిపి సైబరాబాద్ ట్రాఫిక్ విభాగంతో సహకరించాలని అధికారులు కోరారు.

మురుగు పొంగిపొర్లుతోంది..



శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి హుడా ట్రేడ్ సెంటర్ కాలనీలో రోడ్డుపై మురుగు పొంగిపొర్లుతుండటంతో స్థానికులు ఇబ్బందులుపడుతున్నారు. కాలనీలోని కాంక్రీట్ ఒపేర అపార్టుమెంట్ ముందు నుంచి పార్కు వరకు డ్రైనేజీ పొంగి పొర్లడంతో దుర్వాసనతో స్థానికులు అసౌకర్యానికి గురయ్యారు. ముఖ్యంగా పాదచారులు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడ్డారు. సంబంధిత అధికారులు వెంటనే సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.


'ఓజ్' సూపర్ యాప్ ఆవిష్కరణ

టీహబ్‌లో ఆవిష్కరించిన సైయింట్ వ్యవస్థాపకులు బివిఆర్ మోహన్‌రెడ్డి, సినీ నటి పాయల్ రాజ్‌పుత్



గచ్చిబౌలి: హైదరాబాద్ నాలెడ్జి సిటీలోని టీ హబ్‌లో 'ఓజ్' సూపర్ యాప్‌ను సైయింట్ ఛైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డి, సినీ హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ ఆవిష్కరించారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు మరో కొత్త యాప్ అందుబాటులోకి వచ్చింది.సైయింట్ ఛైర్మన్ బివిఆర్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ యూపీఐ, గ్రాసరీస్, మెడిసిన్, క్యాబ్, సోషల్ నెట్ వర్క్, ఫుడ్ డెలివరీ, హోటల్స్, ట్రావెల్స్, మూవీ తదితర సేవలందించేందుకు ఒకే యాప్‌లో అందుబాటులోకి తేవడం ఆనందదాయకమన్నారు. ఈ యాప్ ద్వారా తక్కువ ధరలకే అందుబాటులోకి వస్తాయన్నారు.సినీ నటి పాయల్ రాజ్‌పుత్ మాట్లాడుతూ విదేశాల్లో ఇలాంటి యాప్‌లు అందుబాటులో ఉంటాయన్నారు. మనదేశంలో మొదటిసారిగా అన్ని రకాల సేవలు అందించే ఓజ్‌యాప్‌ను తీసుకరావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సినీ నిర్మాత మియాల రవీందర్‌రెడ్డి, యాప్ వ్యవస్థాపకులు సందీప్ వంగల, మానస చాగంటి, చందు వంగళారితో పాటు నిర్వాహకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



శేరిలింగంపల్లి: విద్యుత్ సంబంధితత మరమ్మతుల కారణంగా నల్లగండ్ల హుడా కాలనీ, ఎపిస్టిమో గ్లోబల్, జవహర్ నవోదయ, లేక్ వ్యూ ఫీడర్ల పరిధిలో బుధవారం విద్యుత్ నిలిపివేయనున్నట్లు నల్లగండ్ల ఏఈ వెంకటనారాయణరెడ్డి తెలిపారు.

- 11 కేవీ నల్లగండ్ల హుడా కాలనీ, ఎపిస్టిమో గ్లోబల్ ఫీడర్‌ల పరిధిలో మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 3.30 గంటల వరకు నల్లగండ్ల హుడా వాటర్ ట్యాంక్ ఏరియా, నల్లగండ్ల హుడా కాలనీ, రత్నదీప్ సూపర్ మార్కెట్ వెనుక భాగం, సాధన స్కూల్ ఏరియా, తెల్లాపూర్ రోడ్డులలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.
- 11 కేవీ జవహర్ నవోదయ, లేక్ వ్యూ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 4 గంటల వరకు నల్లగండ్ల విలేజ్, మెయిన్ రోడ్డు, రత్నదీప్ సాయిరాం కాలనీ, నల్లగండ్ల మెయిన్ రోడ్డు, అపర్ణ అపార్టుమెంట్స్ సైడ్ కంచ గచ్చిబౌలి, సాయిరాంనగర్, డైమండ్ కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

శంకరమఠంలో వేదాధ్యయనం

మోతీనగర్: మోతీనగర్‌లోని శ్రీ శృంగేరి శారదా శంకరమఠంలో 21 నుంచి 23వ తేదీ వరకు సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు రాజమండ్రి శ్రీ దత్తాత్రేయ వేద విద్యా గురుకులం ప్రధానాచార్యులు, బ్రహ్మశ్రీ గుళ్లపల్లి సీతారామచంద్రచే వేదాధ్యయనము, వేదోక్త కర్మానుష్ఠానం వలన సర్వ ప్రాణులకు కలిగే ప్రయోజనాల గురించి వేదార్థ ఉపన్యాసం ఉంటుంది. ఈ కార్యక్రమానికి వేదాభిమానులంతా విచ్చేయాలని కార్య నిర్వహణాధికారి సిఎస్ఆర్‌మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు.

ఆలయ హుండీ లెక్కింపు



జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండలంలోని వీరన్నగూడ గ్రామంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ హుండీని మంగళవారం లెక్కించారు. దేవాలయ పర్యవేక్షకులు శ్రీనివాస్, ఈఓ శశిధర్‌ల ఆధ్వర్యంలో రాజరాజేశ్వరస్వామి సేవా సమితి సభ్యులు లెక్కించారు. హుండీ ఆదాయం రూ.13.12లక్షలు వచ్చిందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వేణు, లక్ష్మీనారాయణ, అర్చకులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు

గచ్చిబౌలి: మియాపూర్ సర్వే నంబర్ 44 ప్రభుత్వ భూమిలో బీఆర్ఎస్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ చేపట్టిన అక్రమ నిర్మాణం, అభివృద్ధి పేరిట భారీ ఎత్తున రోడ్డు నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి వెస్ట్‌జోన్ జోనల్ కమిషనర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. అలాగే ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి అయిన రేవంత్ రెడ్డికి కూడా పంపించడం జరిగిందని భాస్కర్‌రెడ్డి తెలిపారు. కార్పొరేటర్‌తో పాటు సహకరించిన అధికారులను గుర్తించి సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.